తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 1 -05-2025
పేజీ :-20

# గ్రామంలో వీధిలైట్లు లేక మూగబోయిన వీధులు

- 20 రోజులు అయిన పట్టించుకోని గ్రామ సెక్రెటరీ
- 15 నెలలు నుండి ఎలాంటి అభివృద్ధి లేదు
- ఇంతకుముందు ఉన్న సెక్రెటరీ లు మంచిగా పని చేసేవారు
- మాకు ఈ సెక్రెటరీ వద్దు అంటున్న గ్రామ ప్రజలు
- సెక్రటరీ పై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి



7లో

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో 20 రోజుల నుండి వీధిలైట్లు లేక మూగబోయిన వీధిలు. అసలే వేసవికాలం ఈ వేసవి కాలంలో పాములు,తేలు,ఎక్కువ వచ్చే అవకాశాలు ఉన్నాయి వీధిలైట్లు లేకపోతే విషపురుగులు కొరికితే ఎవరు బాధ్యత వీధిలైట్లు వేయాలని గ్రామ ప్రజలు ఎనో సార్లు చెప్పినప్పటికీ నిర్లక్ష్యగా వేస్తాను అంటాడు కానీ వేయడం లేదు,వీధుల్లో ప్రజలు నీళ్లు చల్లుతూన సమయంలో వీధిలో ఉన్న ప్రజలు ఒకరి ఒకరు కొట్లాడుతూ ఉంటే కూడా పట్టించుకోవడం లేదు. గ్రామానికి సంబంధించినటువంటి ట్యాంకర్ రంధ్రాలు పడి ఆరు నెలలు అవుతున్న పట్టించుకోవడం లేదు సెక్రటరీ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు పోతాడో ప్రజలకు తెలియదు. ఎందుకంటే ఆయన ఉండేది కర్నూల్ లో ప్రజలు ఏమన్నా అడుగుతే నేను కర్నూల్ నుండి రావాలి కదా అంటాడు

# వనపర్తిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

- ఘనంగా స్వాగతం పలికిన మంత్రి. జూపల్లి, ఎంపీ. మల్లు రవి, చిన్నా రెడ్డి, ఎమ్మెల్యే. మేఘా రెడ్డి
- జిల్లాలో రూ. 193 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** జిల్లాలో రూ. 193 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనల సందర్భంగా బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ముందుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న హెలి పాయిడ్ వద్దకు చేరుకున్న ఆయనను రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా . జి. చిన్న రెడ్డి,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం రూ. 193 కోట్ల అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో 2259 చరపు గజాల్లో రూ. 8.50 కోట్లతో నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి గృహాన్ని, 1002 చదరపు గజాల స్థలములో రూ. 4.00 కోట్లతో నిర్మించిన ప్రిన్సిపాల్, సిబ్బంది క్వార్టర్ భవనాలకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. మండల

మిగతా 2లో

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాలు,తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దు
- ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు
- ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్,మంత్రి తుమ్మల



6లో

# పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన రాయపోల్ మండల విద్యార్థులు

**రాయపోల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి:** రాయపోల్ మండలంలో ఆరు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, కేజీబీవీ పాఠశాలలో 298 విద్యార్థులకు గాను 294 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రాయపోల్ మండలంలో రాంసాగర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రాగి అశ్విత (549) మండల వ్యాప్తంగా మొదటి స్థానంలో, పి వైష్ణవి(537) కేజీబీవీ పాఠశాల ద్వితీయ, రాయపోలు ఉన్నత పాఠశాల విద్యార్థి జిన్న వైష్ణవి (536) వచ్చినట్లు మండల విద్యా విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. రాయపోల్ మండలం రామారంలో 29 మందికి గాను 29, వడ్డేపల్లి లో 35కి 35, రాయపోల్లో 64 మందికి 64 మంది, రాంసాగర్ 38, అనాజిపూర్లో 12, కేజీబీవీ 38, రామారా%శీ% 29 అన్ని పాఠశాలల్లో 100% ఉత్తీర్ణత సాధించాయి, బేగంపేట పాఠశాలలో 82 మంది విద్యార్థులకు గాను 78 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

# "పది" లో మాంటిస్సోరి వంద శాతం ఉత్తీర్ణత

**అలంపూర్, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పదో తరగతి ఫలితాలను విడుదల చేసింది. స్థానిక మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు 2024-%25 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యద్భుతమైన విజయాన్ని సాధించి విద్యా రంగంలో తమ ప్రతిభను చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 71 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారందరూ ఉత్తీర్ణులై వంద శాతం విజయం సాధించారు. వీరిలో 70 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. ఇందులో కర్నె పూజిత 538 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. పాఠశాల డైరెక్టర్ కె. యన్. వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ ఈ విజయం ఉపాధ్యాయుల నిబద్ధత, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకార ఫలితమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల త్యాగం ఫలించిందని, ఈ విజయం పాఠశాల ఖ్యాతిని మరింతగా పెంచిందని తెలిపారు. ఈ గొప్ప విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యా ప్రయాణానికి మరింత సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలియజేశాయి.

# అకాల వర్షం -తడిసిన ధాన్యం



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ పట్టణం తో పాటు నియోజక వర్గంలో గ్రామాలలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి వరి రైతుల అవస్థలు పడ్డారు. సంచులలో నింపి తూకం చేసిన ధాన్యం ఎక్కడికక్కడ నిలిచిపోయి ట్రాన్స్‌పోర్ట్ చేయడంలో లారీల సమస్యతో రైతులు ఇబ్బంది పడ్డారు. పలు గ్రామాలలో అకాల వర్షంతో ధాన్యం రాశులు తడిసి పోయాయి. ఎప్పుడు వర్షం పడుతుందో ధాన్యం ఎప్పుడు తడుస్తాయో అని రైతులు ఆందోళనలలో కొట్టుమిట్టాడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టి కవర్లు కప్పి జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



# వనపర్తిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి అధికారి కార్యాలయ సముదాయంలో రూ. 5.00 లక్షలతో ఏ విధంగా ఒక ఇల్లు నిర్మించవచ్చో ఇందిరమ్మ ప్రదర్శన ఇంటిని ప్రారంభోత్సవం చేశారు. అక్కడే రేవల్లి, శ్రీరంగాపూర్, ఏదుల మండల తహసిల్దార్ కార్యాలయాల భవనాలకు శంకుస్థాపన చేశారు. ఒక్కో కార్యాలయ భవనానికి రూ. 32 లక్షలకు అంచనా ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా ఎంపీలాడ్ నిధులు రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహ భవనానికి శంకుస్థాపన చేశారు. కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న పాత భావాన్ని రూ. 69 లక్షల ఖర్చుతో పునర్వ్యవస్థీకరణ చేసిన కళాశాల విద్యార్థుల బాలుర వసతి గృహాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లా ప్రజలు, పిల్లలు ఉదయం సాయంత్రం పూట ఆహ్లాదకరంగా గడపటానికి రూ . 55 లక్షల వ్యయంతో డా. బి.ఆర్. అంబేద్కర్ (నల్ల చెరువు) చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను ప్రారంభోత్సవం చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మైనారిటీ మహిళల స్వయం ఉపాధి కొరకు 200 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు రూ. 175. యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో చేపట్టే గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నిర్మాణానికి రూ. 2 కోట్లు, విద్యార్థులకు వేసవి క్రీడ శిక్షణ శిబిరాలకు క్రీడా సామాగ్రి పంపిణీ కోసం రూ. 1 లక్ష రూపాయలు మొత్తం 193 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా . జి. చిన్న రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి. అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంపై అవగాహన కల్పించిన రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో భూభారతి

**రాయపోల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామ రైతు వేదికలో అవగాహన కల్పించారు. ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఒక సంవత్సరం పాటు భూ సమస్యలు, రైతులు పట్టెదార్లు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 4 జనవరి 2025 గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది. సాదా బైనమాకి సంబంధించి తెల్ల కాగితం మీద కొనుగోలు చేసిన 2014 అంటే రాష్ట్రం ఏర్పడే కంటే ముందు ఒకవేళ అప్పుడు తెల్ల కాగితం మీద కొనుగోలు చేసి ఉండి సన్న చిన్నకార రైతులు 12 అక్టోబర్ 2020 నుంచి 10 నవంబర్ 2020 మధ్యలో అర్జీ పెట్టుకొని గత 12 సంవత్సరాలు కాస్తూ లొ ఉన్నట్లయితే జిల్లా వ్యాప్తంగా సుమారు 44 వేల అప్లికేషన్స్ మన దగ్గర ఉన్నాయని తప్పకుండా వాటి మీద కూడా అర్హులు అందరికీ కూడా ప్రాసెస్ చేసి వారందరికీ ఆ భూమి పైన హక్కులు కల్పియాలని కూడా ఈ భూభారతి చట్టం ఉంది. ఎస్సీ ఎస్టీ అసైన్డ్ భూమిపై హక్కులు కల్గిన వారు, మోకా మీద లేకుండా కొంత మంది అమ్ముకున్న వారి 1977 యాక్ట్ ప్రకారం అసైన్డ్ అమ్మడానికి వీలులేదు అని రెగ్యులరైజేషన్ చేసే ఆప్షన్ ఉంది. అనర్హులకు చేతికి వెళితే వారి నుండి ప్రభుత్వం భూమిని తీసుకుని అర్హులైన వారికి అందివ్వడం జరుగుతుంది. ప్రభుత్వ భూములు, ఎండోమెంట్, ఇతరత్రా భూములు ఎవరైనా కబ్జా చేసి ఉంటే వారికి నోటీస్ ఫీల్డ్ వెరిఫై చేసి నిజనిర్ధరణ జరిపి నిర్ణిత కాల వ్యవధిలో ప్రభుత్వం తీసుకుంటుంది. వారసత్వ భూములు కుటుంబాలలో కలహాలు జరుగుతాయని అందరి వారసులను నోటీస్ ఇచ్చి పిలిపించి మ్యుటేషన్ పద్ధతిలో నెల రోజుల పరిష్కారం. సర్వే నంబర్ రీ సర్వే చెయ్యడానికి సర్వే నంబర్లు ఉన్న భూ యజమానులు అందరిని పిలిపించి అందరూ అమోదం తెలిపి రీ సర్వే నంబర్ ఇవ్వడం జరుగుతుంది. 8 వేల సర్వే, 10 వేల గ్రామ స్థాయిలో పోస్టులు భర్తీ చేసి అందరికీ రెవెన్యూ వ్యవస్థ ను బలోపేతం చేసి ప్రజలకి పారదర్శకంగా జిల్లా స్థాయిలో అన్ని సమస్యలు పరిష్కారం జరగాలని ఈ చట్టం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో బాలయ్య, ఏవో నరేష్, ఆర్ ఐ భాను ప్రకాష్, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏఈవోలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## నారాయణఖేడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డా జీ నారాయణ

**కల్హే ర్ 30. ఏప్రిల్‌ట ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కేంద్రంలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా డా జీ నారాయణ బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర కళాశాల ఉన్నత విద్యాశాఖ కమీషనర్ శ్రీమతి దేవసేన ఆదేశాల మేరకు నారాయణఖేడ్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న నారాయణ కు కళాశాల ప్రిన్సిపాల్ గా నేటి నుంచి బాధ్యతలు ఇవ్వడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ గా బరువు బాధ్యతలు తమ విద్యార్థులపై శ్రద్ధ మరియు ఏకాగ్రత విధేయతలతో వారికి ఉన్నత శిఖరాలకు అందించడం చదువుపై ఉన్న ఆసక్తిని బట్టి వారికి ప్రోత్సాహం ఇవ్వడం గురుతర బాధ్యత గా స్వీకరించాల్సి వస్తుందని. కావున నాతోటి అధ్యాపక వర్గం సహాయ సహకారాలు అందిపుచ్చుకుని ఆ యొక్క కళాశాల యొక్క కీర్తి ప్రతిష్టలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడానికి కృషి చేయగలనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన అధ్యాపక బృందం ఉన్నారు

## అలిగేరి వెంకటేష్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో అలిగెరి వెంకటేష్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చందానగర్ స్వాగత్ హెూటల్ ఎదురుగా చలివేంద్రం, పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బిజెపి శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలిగేది అర్జున్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... వేసవికాలంలో చలివేంద్రం నిర్వహించడం వల్ల ఎండ వేడిమి తట్టుకోలేక చాలామంది ప్రజలు చలివేంద్రంలో ద హార్తి తీర్చుకుంటారని ఆయన అన్నారు. అదేవిధంగా పేద చీరలు అందజేయడం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేసినందుకు ట్రస్టు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, నవీన్, వసంత్, అఖిల్, జాన్ వెస్లీ, సుభాష్, హరీష్, సామ్యూల్, వెంకీ, వెంకటేష్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి)ా:** వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ శుభకార్యాల వేడుకలు, నూతన గృహప్రవేశ వేడుకలు, వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## క్షయవ్యాధి నివారణ సమాచార కరపత్రిక విడుదల చేసిన. శాసనసభ్యులు శ్రీ: డాక్టర్ పి సంజీవరెడ్డి.

**కల్హే ర్ 30. ఏప్రిల్‌ట ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం నికి క్షయ విముక్తి కలిగించే దిశగా కృషి చేయాలని. కృషి చేస్తున్న వైద్య సిబ్బందికి మరియు రాష్ట్ర ప్రభుత్వ నికి కృతజ్ఞతలు తెలుపుతూ .శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి. చేతుల మీదుగా క్షయ వ్యాధి నివారణకు సంబంధించిన సమాచారము మరియు అవగాహన కరపత్రిక విడుదల చేయడం జరిగింది. సంగారెడ్డి జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డా. అరుణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం స్థానిక శాసనసభ్యుల స్వగృహంలో నిర్వహించడం జరిగింది డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూదక్షయ వ్యాధికి పట్ల భయపడాల్సిన అవసరం లేదు సకాలంలో మందులు వాడడం వల్ల క్షయ వ్యాధి తగ్గిపోతుంది మరియు పోషకాహారం ద్వారా కూడా టీబి తొందరగా నయం అవుతుందని అన్నారు ఈ సందర్భంగాఅరుణ కోఆర్డినేటర్



మాట్లాడుతూ రెండు వారాల పాటు దగ్గుతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకూడద న్నారు. దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా క్షయవ్యాధిని 2025 నాటికి పూర్తిగా నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తుల దత్తతకు జిల్లాలో దాతలు ముందుకు రావాలని కోరారు.

# అరోరా విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

మేడిపల్లి (ప్రజాజ్యోతి) మేడ్చల్ జిల్లా, పర్వతాపూర్ శివారు ప్రాంతంలో ఉన్న అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ ఎంబీఏ,ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పదిరోజులుగా విశ్వవిద్యాలయం మధ్యంతరంగా తీసుకొచ్చిన పరీక్ష షెడ్యూల్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆందోళన నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతుతెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా దంతం రాకేష్ మాట్లాడుతూదఅరోరా విశ్వవిద్యాలయంలో 2023 వ సంవత్సరం ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు దాదాపు 240 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అడ్మిషన్ తీసుకునే ముందు కేవలం కోర్స్ కి సంబంధించిన పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం. ఇతర ఎటువంటి పరీక్షలు కానీ ఫీజులు కానీ ఉండవు అని విశ్వవిద్యాలయ యాజమాన్యం తెలియజేయడం జరిగింది. కానీ ఇంకో 4 నెలల వ్యవధిలో కోర్స్ పూర్తి కావస్తున్న తరుణంలో అర్థాంతరంగా ఇతర పరీక్షలు రాయాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మేము విధించిన పరీక్షలు రాయకపోతే మిమ్మల్ని ఫెయిల్ చేస్తామని విశ్వవిద్యాలయ యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంలో విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరికి పోకుండా విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తెసుకోవాలని, అడ్మిషన్ తీసుకునే ముందు మీరు చెప్పిన మాట ప్రకారం పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు విలువైన భవిష్యత్తు కాపాడాలని, వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల విద్యార్థులను న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటూ.. పోరాటాలు కొనసాగిస్తామని తెలియాజేయడం జరిగింది. ఈ ధర్నాలో బిఆర్ఎస్వి నాయకులు వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సజావుగా సాగాలి

**పటాన్ చెర్/ప్రజాజ్యోతి ఏప్రిల్ 30:** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా కొనసాగిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. బుధవారం జిన్నారం మండల కేంద్రంలోని సెర్ఫ్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.దఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... "కేంద్రాల్లో గన్ని సంచుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. రైతులు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలించాలి. తేమ శాతం తక్కువగా ఉన్నప్పుడు వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు మిల్లులకు తరలించాలి," అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాలూకా రిజిస్టర్ లో రైతుల పూర్తి వివరాలు నమోదు చేయాలని ఆమె సూచించారు. రైతు పేరు, ఫోన్ నంబర్, కొనుగోలు తేదీ, ధాన్యం మొత్తంతోపాటు తేమ శాతం వంటి అంశాలను ఓపీఎంఎస్‌లో సమగ్రంగా నమోదు చేయాలని ఆమె ఆదేశించారు. మిల్లర్లు లోడింగ్, అన్ లోడింగ్



విషయంలో ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. రైతుల ను ఇబ్బంది పెట్టే ఏ చర్యలైనా జరిగినట్లయితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కేంద్రాల ల్లో ధాన్యాన్ని ఎక్కువ రోజుల పాటు నిల్వ చేయరాదని, అవసరమైన సమయంలో తక్షణమే తరలించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కుప్పలను పరిశీలించిన కలెక్టర్, అక్కడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులతో క్షేత్రస్థాయిలో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి కేంద్రాల నిర్వహణపై సూచనలు ఇచ్చారు.

## ప్రతీ ఒక్కరిని సమానంగా చూసే మనసు పెంచుకో అంటూ సన్మార్గాన్ని చూసిన దైవం సద్గురు సాయినాథుడు:

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** 125 - గాజుల రామారం డివిజన్ మహాదేవపురంలోని శ్రీశ్రీశ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం 13వ వార్షికోత్సవ మహెూత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.... "ప్రతీ ఒక్కరిని సమానంగా చూసే మనసు పెంచుకో" అనే బోధలనతో మానవ సమాజానికి మంచి మార్గనిర్దేశనం చేసిన దైవం సాయిబాబా అని అన్నారు. అనంతరం సీనియర్ నాయకులు చెట్ల వెంకటేష్ పుట్టిన రోజు సందర్భంగా వారిని కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్ ,సుంకరి చందు, సాయిబాబా, దూలప్ప, శివ నాయక్, ప్రసాద్, జునైద్, దేవాలయ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, ప్రసాద్, రంగారావు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రుచి టిఫిన్స్ స్నాక్స్ ను ప్రారంభించిన రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ పరీక్ ప్లాజా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రుచి టిఫిన్స్ %డ% స్నాక్స్ టిఫిన్ సెంటర్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో టిఫిన్ సెంటర్ యాజమానులు అప్పారావు, వెంకటేశ్వరావు, వెంకట్ రావు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, హరి గుప్త, పాల్గొన్నారు.

## నగరంలో ఉత్పత్తి కేంద్రాన్ని ఆవిష్కరించిన ఆజాద్ ఇంజినీరింగ్



హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) : ప్రెసిషన్ ఇంజినీరింగ్ పరికరాల తయారీలో అగ్రగామి అయిన ఆజాద్ ఇంజినీరింగ్ సంస్థ హైదరాబాద్ తునికిబొల్లారంలో సరికొత్త ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించినట్లు ఆజాద్ ఇంజినీరింగ్ సీఈఓ, ఛైర్మన్ రాకేష్ చొప్దార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జీఈ వెర్నోవా వారి స్టీమ్ పవర్ సర్వీసెస్ బిజినెస్ కోసం ఆజాద్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఓ సరికొత్త మైలురాయి అందుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీన్ లీడర్ రొడోల్ఫ్ టోరెస్, సోర్సింగ్ లీడర్ అంకుర్ చందక్, గ్లోబల్ కమోడిటీ లీడర్ మార్టిన్ షేఫర్, సప్లయర్ క్వాలిటీ లీడర్ అఖనా కబాకా, గ్లోబల్ ప్లానింగ్ లీన్ లీడర్ కార్లీ లోరెన్స్ పాల్గొన్నారు.

## ఉద్యమ కెరటానికి దక్కిన అపూర్వ గౌరవం

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం బడంగ్ పేట్ పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతి శాఖ వారి సౌజన్యంతో, నింగి నేల- మేము సైతం మీ ఆత్మీయ నేస్తం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమానికి తన ప్రాణ త్యాగంతో ఊపిరి పోసిన నల్లగొండ జిల్లా ముద్దుబిడ్డ అమరుడు శ్రీకాంత్ చారి మెమోరియల్ అవార్డు ను వారి తల్లి శంకరమ్మ, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న చేతుల మీదుగా గజ్జల శ్రీనివాసులు అందుకున్నారు. ఈ సందర్భంగా గజ్జల శ్రీనివాసులు మాట్లాడుతూ అవార్డును తీసుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిబద్ధత, నిస్వార్థంగా పని చేసిన నాలాంటి ఉద్యమ కారులను గుర్తించి, సత్కరించిన శ్రీకాంత్ చారి మెమోరియల్ సభ్యులకు, నింగి నేల-మేము సైతం మీ ఆత్మీయ నేస్తం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు అందుకున్న గజ్జల శ్రీనివాసులు కు గడ్డం సత్యనారాయణ, గిలకత్తుల శ్రీనివాసు, వేముల రమేష్ నగేష్ పరశురాం బంధు, మిత్రులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి శాసన సభ స్పీకర్ మధుసూదనాచారి, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నేతలు, తదితరు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్



హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) : బుధవారం విడుదలైన ఎస్ఎస్సీ ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్(ఓజీఎస్) విద్యార్థులు 99 శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్కూల్ వైస్ చైర్ పర్సన్ మణికొండ ప్రార్థన తెలిపారు. జి.సిద్ధార్థ(10 జిపిఏ), 6 మంది విద్యార్థులు 90 శాతం, 25 మంది విద్యార్థులు 80 నుండి 90 శాతం మధ్య గ్రేడ్‌లు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయి పంచి పెట్టారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ ప్రభాకర్, హెడ్ మిస్ట్రెస్ ఫహ్మీదా అభినందించారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఆర్డిఓ అనంతరెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి)ం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ లో గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదల గుడిసెలు ఇటీవల అగ్ని ప్రమాదంలో ఆహుతైన విషయం విధితమే. ఈ క్రమంలో బుధవారం ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్టు తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ప్రదేశంలో పర్యటించారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు రెవిన్యూ అధికారుల వెంట ఉండి అగ్ని ప్రమాదం వలన జరిగిన నష్టాన్ని వారికి వివరించారు. అగ్ని ప్రమాదంలో 200 గుడిసెలు ఖాళీ బూడిద అయ్యాయని, గుడిసెల్లో ఉన్న నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి అగ్నికి ఆహుతి అయ్యాయని వివరించారు. ఈ ప్రమాదంలో తమ సర్టిఫికెట్స్ మంటల్లో మసి అయ్యాయని రెవెన్యూ అధికారుల దృష్టికి బాధితులు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేదల కుటుంబాలను ప్రభుత్వం పెద్ద మనసుతో ఆదుకోవాలని ఆర్డీవో అనంతరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. సిపిఐ నాయకుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆర్డిఓ అగ్ని ప్రమాదం వలన నష్టపోయిన నిరుపేదల కుటుంబాలను ఆదుకునేందుకు పూర్తి వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, దాసరి ప్రసాద్, పొన్నాల యాదగిరి, సైదులు ముదిరాజ్, వట్టి నవనీత,కాటి అరుణ, సుజాత, వినోద్ నాయక్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పరశురాముని జయంతి వేడుకలు

హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) : బ్రాహ్మణ ఏక్తా సంఘం ఆధ్వర్యంలో యాప్రాల్‌లోని మల్లన్న ఆలయ ఆడిటోరియంలో శ్రీ పరశురామ జయంతి వేడుకలు ఓజా జీ అధ్యక్షతన జరిగాయి. బ్రాహ్మణ ఏక్తా సంఘ్ అధ్యక్షుడు పంకజ్ కుమార్ త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ పోలీసు అధికారి(ఐపిఎస్) శ్రీరామ్ తివారీని పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి అభినందించారు. లక్ష్మణ్ తివారీ ముఖ్య అతిథికి నిత్య కర్మ పూజ ప్రకాష్ పుస్తకాన్ని, పవిత్ర దారాన్ని బహూకరించి కృష్ణ దేవ్ చౌబే సంగీతంతో స్వాగతం పలికారు. అందరు గురువులకు, గొప్ప వ్యక్తులకు బట్టలు, నిత్య కర్మ పూజా ప్రకాష్ పుస్తకాన్ని ఇచ్చి సత్కరించారు. ఇతర విశిష్ట బ్రాహ్మణ సోదరులకు దుస్తులు ఇచ్చి సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథి, ఇతర ప్రముఖ బ్రాహ్మణులు పరశురాముడికి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వక్తలు అవధేష్ మిశ్రా, వినోద్ ధర్ దూబే, విశాల్ భట్, టిఎన్.పాండే, రాజేశ్వర్ పాండే జీ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రణ్ విజయ్ చౌబే ముఖ్య అతిథికి పూలమాల వేసి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దాదన్ తివారీ, రాజు పాండే, ఎల్ఎన్.చౌబే, ఎస్ఆర్.చౌబే, సంజయ్ పాండే, ధీరేంద్ర చౌబే, మోహన్ జీ పాఠక్, సంజయ్ కుమార్ పాండే, ఎస్.పి.పాండే, కేసరి పాండే, హైకోర్టు న్యాయవాది సుశీల్ పాండే, అఖిలేష్ పాండే, ఇతర బ్రాహ్మణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమరేంద్ర పాఠక్, లక్ష్మణ్ తివారీ, దాదన్ తివారీ, మోహన్ జీ పాఠక్, రాజు పాండే పాల్గొన్నారు.



## ప్రతిభ చాటిన బోయినపల్లి ఆశ్రమ మరియు ప్రభుత్వ బాలికల పాటశాల విద్యార్థులు

సికింద్రాబాద్ / కంటోన్మెంట్ . ( ప్రజా జ్యోతి )30 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలల్లో హైదరాబాద్ జిల్లా బోయినపల్లి బాలిక ప్రభుత్వ పాటశాలకు చేందిన జ్యోత్స్న 540 /600 ు సహస్ర 537 / 600 లు మార్కులు సంధించారు అని పాటశాల ప్రిన్సిపాల్ దుర్గ తెలిపారు అదేవిధానంగా బాపూజీనగర్ లోని తెలంగాణ ప్రభుత్వ గిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల లో 96 శాతం ఉతీర్ణత సాధించింది మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 36 మంది ఉతీర్ణత సాధించినట్లు వీరిలో 12 మంది విద్యార్థులు 500 /600 పైగా మార్కులు సాధించారని పాటశాల ప్రిన్సిపాల్ బానోతు లాలూనాయక్ తెలిపారు ఇందులో ముఖ్యంగా 549 / 600 ు ట్. సతీష్,525 / 600 ు %ూ% రాజేందర్ .521 /600 . శివ శివ రామ్ .. మార్కులు సాధించి తిరుమలగిరి మండల స్థాయిలో ప్రథమ ప్రథమ స్థానంలో ఈ పాటశాల నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా గిరిజన శాఖ అభివృద్ధి అధికారి కోటజీ విద్యార్థులను అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతో పాటు కుల గణనను చేపడుతామనడం అభినందనీయమని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం కేంద్రమంత్రి వర్గం దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామన్ని నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీ జన చైతన్య పోరాట ఫలితం భాగంగానే కేంద్ర ప్రభుత్వం కుల గణనపై నిర్ణయం తీసుకుందన్నారు.



## రిటైర్మెంట్ అనేది వయస్సుకు మాత్రమే....ప్రజాసేవకు కాదు : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** గాజుల రామారం సర్కిల్ కార్యాలయం లో నిర్వహించిన శానిటేషన్ జవాన్ గజేందర్ బాబు పదవీ విరమణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రిటైర్మెంట్ అనేది వయస్సుకు మాత్రమే....ప్రజాసేవకు కాదని అన్నారు. గజేందర్ బాబు గత నలభై ఏళ్లుగా తన సేవలకు ప్రజలకు అందిస్తూ కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారు. ఇలాంటి ఉద్యోగి సేవలు పదవీ విరమణ తర్వాత కూడా ప్రజలకు అవసరమని, వారు ఆయురారోగ్యాలతో సంపూర్ణ జీవితం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహాత్మా బసవేశ్వర 892 వ జయంతోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** శ్రీ మహాత్మా బసవేశ్వర 892 వ జయంతోత్సవాలు అబ్దుల్లాపూర్మెట్ మండలం పరిధిలోని మునగనూరు శ్రీ మహాత్మా బసవేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శివ సాయిరాం కాలనీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో ఘనంగా బుధవారం అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని జయంతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మహాత్మా బసవేశ్వర ఈశ్వర చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలి రావడంతో ప్రాంగణం జనసంద్రంగా మారింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక మాజీ కౌన్సిలర్ మోహన్ గుప్తా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, సుభాష్ పాటిల్, రాజు సోలాపూర్, సుభాష్, సంతోష్ బుక్కా, కపిల్ సాయిగావ్, ప్రభాకర్, రాజేష్ ముక్కాడ్, కోట సోమయ్య, రాజప్ప గండి, సిద్ధం గోటికి, విజయ్, మూర్కే పాల్గొన్నారు.

## సర్వే నెం. 109 భూముల రైతుల కు న్యాయం చేయండి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి ఏప్రిల్ 30:** గుమ్మడిదల మండల పరిధిలోని సర్వే నెం. 109 భూముల వివాదం రైతులను తీవ్రంగా నష్టపరిచిందని, వారికి ప్రస్తుత భూమి విలువ ఆధారంగా కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరును కోరారు. బుధవారం రోజు భూభారతి అవగాహన సమావేశానికి వచ్చిన ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. గుమ్మడిదల గ్రామంలో ఉన్న సర్వే నం. 109 లో మొత్తం 152 ఎకరాల భూమిని రైతులకు అసైన్మెంట్ భూములుగా కేటాయించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అదే భూమిని ఐటీ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కోసం నోటిపై చేసింది. రైతులు అభివృద్ధికి అనుకూలంగా స్పందించారని గోవర్ధన్ రెడ్డి గుర్తుచేశారు. గత ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ పూలింగ్ విధానంలో, ఒక్కో ఎకరాకు 600 గజాల ప్రత్యామ్నాయ భూమి ఇవ్వాలని నిర్ణయించడంతో రైతులు ముందుకు వచ్చారు.డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పలువురు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ గాంధీ

**- మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ వాహన వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్ అందించడం కోసం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను యజమానులు, స్థానిక కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ,శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ప్రజా సేవతో పాటు పదిమంది కి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వ్యాపారాన్ని వృద్ధి చేయడం కోసం గంగాధర్ రెడ్డి చేస్తున్నా సేవలు అభినందనియమని తెలిపారు. ప్రజా సేవలో రాణించినట్లే వ్యాపారంలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీపీసీఎల్ హైదరాబాద్ చెర్లపల్లి, టెరిటరీ మేనేజర్ గురు రాజ్ సాంచ్, మరియు టెరిటరీ కో ఆర్డినేటర్, కార్తీక్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,పలువురు ప్రముఖులు,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,బీజేపీ శ్రేణులు, భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు,మహిళలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా బసవేశ్వర 892 వ జయంతి ఉత్సవాలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** మహాత్మా బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలు వనస్థలిపురం బసవేశ్వర విగ్రహం వద్ద బసవేశ్వర సేవా సమితి మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాల నిర్వాహక కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ గౌడ్,జిట్టా రాజశేఖర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్, స్థానిక సమాజాల నాయకులు చింతల రవి,సంజయ్ కుమార్, ప్రభృతులు మహాత్మ బసవేశ్వరుడికి పూలమాలను వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సేవా సమితి అధ్యక్షులు ఏం ప్రభాకర్, నిర్వాహ కమిటీ అధ్యక్షులు, దీపావళి శ్రవణ్ కుమార్, దీపావళి చంద్రప్ప,దీపావళి ప్రభాకర్,ఎన్ మల్లికార్జున అప్ప,సజ్జీ భద్రప్ప,లాల్ కోట వీరప్ప,బాలు మహేంద్ర, మల్లికార్జున్, కుశాల్ కుమార్, తీర్థయ్య స్వామి,దివాకర్ లింగం,కే,సంగప్ప,బెన్నూర్ శైలేష్,పంచాక్షరి, కే రాజేందర్, విజయ్,ఎన్ సంతోష్,పవన్ జిరిగే, విజయప్ప, మల్లప్ప, అమర్ స్వామి, మధు గౌడ్, లక్ష్మణ్ విగ్రహానికి పూలమాల వేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సకల మానవాళికి కళ్యాణకారకుడని మహా మానవతావాది, ప్రప్రథమ సంఘసంస్కర్త, సమతావాదని పేర్కొంటూ నాటి రోజుల్లో బసవన్న తాడిత పీడిత,



నిమ్న బలహీన వర్గాలవారికి భక్తి భావాన్ని కలిగించటమే కాకుండా వారికి పరమేశ్వర స్వరూపమైన ఇష్ట లింగాన్ని వారి మెడలో ధరింపజేసి వారందరూ స్వయంగా ఏకాంతంగా మనసుతో పరమేశ్వరుడుని పూజించుకోవచ్చునన్నారు.భగవంతుడు, భక్తుని మధ్య మరో అనుసంధానకర్త అనగా పూజారి ఉండాల్సిన అవసరం ఉండకూడదన్న విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించారన్నారు. మనిషికి ,మనిషికి నాటి రోజుల్లో వివక్షత ఉండేదని, ఇటువంటి సామాజిక వివక్షతను తొలగించడానికి అన్ని వర్గాల వారికి సమాన ప్రాతినిధ్యాన్ని ఇవ్వడమే కాకుండా స్త్రీలను కూడా సమాన భావంతో చూడాల్సిన అవసరం ఉందని వారికి సమానమైన హక్కులను, భావ ప్రకటనా స్వేచ్ఛను, తాను కల్పించడమే కాకుండా, తన వల్ల ప్రభావితం చెందినవారిని శివ శివ శరణీమణులుగా తీర్చిదిద్దారన్నారు.

# శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ మండలం మునగనూరు గ్రామం రామానుజ నగర్ కాలనీ లో నూతన దేవాలయ శ్రీ గోవింద క్షేత్రము ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహక కమిటీ సభ్యులు పీవీ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి మునగనూరులో నూతన ఆలయ మహోత్సవానికి విచ్చేయడానికి సంకల్పించారన్నారు. ఈనెల 2 వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిత్యం పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 2 న శుక్రవారం సాయంత్రం శ్రీ భూదా గోదా సమేత గోవింద పెరుమాళ్ళు మరియు శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో రామానుజన్ నగర్ కాలనీలో అంగరంగ వైభవంగా దేవాలయ నూతనమూర్తులతో అశేష భక్తజనులతో దేవాలయ ప్రాంగణము నుండి తిరిగి దేవాలయ ప్రాంగణం వరకు శోభయాత్ర నిర్వహించడం జరుగుతుంది. మరుసటి రోజు శనివారం శ్రీ విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. 4న ఆదివారం మూర్తి కుంభ స్థాపన, సాయంత్రం ఐదు గంటలకు శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్ర సహిత శ్రీ విష్ణు సహస్రనామసూత్ర పారాయణం ఉంటుందన్నారు. 5న సోమవారం ఉదయం బాల భోగ గోష్టి సాయంత్రం శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్ర సహిత శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం ఉంటుందన్నారు. అరుణ మంగళవారం ఉదయం బాల బుగ గోష్టి చతుస్థానార్చనలు తదితర కార్యక్రమాలు ఉంటాయని,7న బుధవారం ఉదయం ఆలయ గోపుర మంటపాదులకు ఛాయ స్థాపనం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళ శాసన పూర్వక అనుగ్రహ భాషణం,8 న గురువారం వైశాఖ శుద్ధ ఏకాదశి గురువారం ఉదయం 6 గంటల 50 నిమిషాలకు గర్త పూజ యంత్ర ప్రతిష్టాపన, ఆలయ శిఖర ప్రతిష్ట, మహా పూర్ణాహుతి కార్యక్రమం, సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్ర సహిత శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం శాంతి కళ్యాణ మహోత్సవం అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉత్సవ పరిసమాప్తి ఉంటాయని ఆయన తెలిపారు.





## పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులు

**మొదటి మూడు స్థానాల్లో నికిత, ఉషశ్రీ, మనీషా**

**వంద శాతం ఉత్తీర్ణత సాధించిన చిన్నతుండ్ల హైస్కూల్**

**497 మందికి 435 మంది విద్యార్థుల ఉత్తీర్ణత**

**యాచారం, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ బడుల విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను చాటి ఉత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించి ఉత్తమ మార్కులు సాధించారు. టీజీ మోడల్ స్కూల్ గనుగల్ కు చెందిన సిహెచ్. నికిత 600 మార్కులకు గాను 547 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా మేడిపల్లి జెడ్పీ హైస్కూల్ కు చెందిన కే ఉషశ్రీ 536 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలోను నల్లవెల్లి జెడ్పీ హైస్కూల్ కు చెందిన ఏ మనిషా 524 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. కాగా చిన్నతుండ్ల జడ్పీ హైస్కూల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా టి కుశాల్ కుమార్ 600 మార్కులకు 443 మార్కులు సాధించారు. 12 జడ్పీ హైస్కూల్లలో 497 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 435 మంది విద్యార్థులు పాసయ్యారు. బాలికలు 88 శాతం, బాలురు 86 శాతంతో మొత్తం 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ పాండురంగారెడ్డి, ఆయా పాఠశాలల టీచర్లు అభినందించారు. పరీక్షలు తప్పిన వారు ఆందోళన చెందవద్దని నిబ్బరంగా ఉండి మరో మారు పరీక్షలకు సన్నద్ధమై ఉత్తీర్ణులు కావాలని సూచించారు.

## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన విజయ రత్నా విద్యార్థులు

**- పది ఫలితాలలో మరోమారు ప్రభంజనం.**

**మేడిపల్లి (ప్రజా జ్యోతి ) :** రాష్ట్రం ప్రభుత్వం విడుదల చేసిన పది ఫలితాలలో విజయరత్న స్కూల్ విద్యార్థులు విజయ దంఖా మోగించారని స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విజయరత్న స్కూల్ డైరెక్టర్స్ కె.విజయసేన రెడ్డి,ఎం.నరేంద్రనాథ్,ఎం.నర్సింహా రావు,కె.శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ఉప్పల్, మేడిపల్లి, పీర్జాదిగూడ, ఘట్కేసర్ పరిధిలో స్కూల్స్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో విజయకేతనాన్ని ఎగు రవేసి శిఖరాగ్రాన నిలిచిందని అన్నారు.బి.నివేధిత 590,కె.భార్గవ్ యాదవ్ 588,సిహెచ్.లక్ష్మణ్ 588 ,సిహెచ్.రోహిత్ దత్త 588,ఎ.సిరి588లతో పాటు 580-589 (15 మంది విద్యార్థులు),570-579 (27 మంది విద్యార్థులు), 560-569 (21 మంది విద్యార్థులు),550-559 (15 మంది విద్యార్థులు),540 మార్కులకు పైన (106 మంది విద్యార్థులు),500 మార్కులకు పైన (175 మంది విద్యార్థులు) మంచి మార్కులు సాధించినట్లు తెలిపారు.యాజమాన్య విద్య వార్షిక ప్రణాళికబద్ధమైన నియమాల సరళి, ఉపాధ్యాయ బృందం సమిష్టి మేధాసంపత్తి,మొక్కవోని విద్యార్థుల సంకల్పం,కఠోర శ్రమ,క్రమశిక్షణతో కూడిన అభ్యసన వల్లనే సాధ్యమైందని కొనియాడారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం చేపట్టిన నిర్ణయాలకు అనుగుణంగా ప్రణాళిక,తగిన వ్యూహాలు, మూల్యాకనంలోని మార్పులు చోటుచేసుకున్న కూడా విద్యార్థులలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకునే విధంగా యాజమాన్యం విద్యార్థులను తీర్చిదిద్దిందని అని తెలిపారు. విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు,విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి కృత్షతలు తెలిపారు.

## కేంద్రం కులగణన ప్రకటన రాహుల్ గాంధీ పోరాట ఫలితమే

**-జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ**



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** దేశంలో జనగణనలో కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని ప్రకటించడం హర్షనీయమని జాతీయ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ అన్నారు. ఈ విజయం రాహుల్ గాంధీ దేనని ఆయన అన్నారు. ఈ మేరకు బుధవారం ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకొని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ బిల్లులను ఆమోదిస్తూ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, 22 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన బీసీ ఆజాది జేఏసీ చైర్మన్, హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ దీక్ష ఫలించిందన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కులగణన చేపడతామని ప్రకటన విడుదల చేయడం గొప్ప పరిణామం అన్నారు. ఈ ఆమరణ నిరాహార దీక్షకు నేతృత్వం వహించిన ఆలిండియా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ, హిందూ బీసీ మహాసభ కార్యవర్గానికి, బీసీ ఆజాది ఫెడరేషన్, రాష్ట్ర అంబేద్కర్ ఆజాది సంఘం, బీసీ సంక్షేమ సంఘం వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల నాయకులు బత్తుల సిద్దేశ్వర పటేల్ కు సంఘీభావం తెలిపినందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం జనగణనలో కుల గణన చేస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదంతా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడికి తలొగ్గిన ఫలితంగానే బీసీలకు ఈ విజయం దక్కిందని వివరించారు. దేశంలోని 76 కోట్ల ఓబీసీల తరఫున డబ్ల్యూ నెం. 1414 /2020 లో జనగణనలో కులగణన చేపట్టాలని సుప్రీం కోర్టులో కేసు వేసి, డాక్టర్ కే.చౌహన్ వంటి ప్రసిద్ధ లాయర్లను నియమించుకొని, గత ఆరేళ్లుగా తీవ్ర పోరాటం జరిపిన విషయం గుర్తు చేశారు. అన్ని సంఘాలను సమన్వయం చేసుకొని ముఖ్యంగా ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ సహకారంతో లక్ష పోస్టు కార్డుల ఉద్యమం కొనసాగించానని పేర్కొన్నారు. వీటన్నింటి ఫలితంగానే జనగణనలో కులగణనకు కేంద్రం నడుంబిగించినట్లు ఆయన స్పష్టం చేశారు.

## యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి:రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్30:** యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్. అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు.రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారంనడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవా లని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం, డి. ఆర్. డి. ఎ. మొఘులాప్ప, డి. ఎ. ఓ. జాన్ సుధాకర్, డిఎం సివిల్ సప్లయిస్, డిసిఓ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే రాక

**కేశంపేట మే (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** షాద్నగర్ శాసనసభ్యులు ప్రభుత్వ రంగస్థలం చైర్మన్ వీర్లపల్లి శంకర్ గురువారం కేశంపేట మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో నికి సింగిల్ విండో లో వడ్ల కొనుగోలు కేంద్రమును ప్రారంభించనున్నారు ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల రైతులు కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ప్రజలు విధిగా పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కేశంపేట మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం కోర్యారు

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**మొయినాబాద్ తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్**



**మొయినాబాద్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జా చేసే చర్యలు తీసుకుంటామని ఎంతటి వారికైనా చర్యలు తప్పవు అంటూ మొయినాబాద్ తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్ అన్నారు, పెద్ద మంగళారం ప్రభుత్వ భూమి సర్వే నెం. 218 లో సుమారు 2 ఎకరాల భూమి చుట్టూ వేసిన అక్రమ ఫెన్సింగ్ మరియు టిన్ షెడ్ ను జేసీబీ సహాయంతో తొలగించిన రెవెన్యూ అధికారులు. కూల్చివేతల్లో పాల్గొన్న మండల గిర్దవర్ రోజా, రెవెన్యూ సిబ్బంది బాలకృష్ణ తదితరులు.బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని వెల్లడి.

## నృత్యం ఒక కళ

**చేవెళ్ల ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** కూచిపూడి నృత్యం ఒక కళ అని భాష సంస్కృతిక డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాష సంస్కృతిక డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ, ప్రత్యేక అతిథిగా కూచిపూడి సంగీత నాట్య చార్యులు డాక్టర్ పసుమర్తి శేషుబాబు పాల్గొన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో డిసెంబర్ 24వ తేదీ 2023 ప్రపంచవ్యాప్తంగా 7,000 మందితో కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో 4218 మంది గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ఎంపికయ్యారు. అందులో గుడి మల్కాపూర్ కృషి నృత్య అకాడమీ నుంచి 60 మంది కూచిపూడి కళాకారులు నృత్య పోటీలు పాల్గొనగా అందులో 31 మంది నృత్యకారులు ఎంపికయ్యారు. అందులో చేవెళ్ల మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన చల్లపల్లి చైత్ర గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కు ఎంపికై ముఖ్య అతిథులచే బహుమతిని రవీంద్రభారతిలో అందుకున్నారు. అవార్డు రావడంతో తల్లిదండ్రులు చల్లపల్లి మహేందర్ శ్వేత ఆనందం వ్యక్తం చేశారు.



# రాజ్యాంగ బద్ధంగా రైతుకు వ్యాపారితో సమానంగా హక్కులు కల్పించాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్. ఆర్.అల్వార్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు బ్యాంకుల వద్దకు భూమిని తాకట్టు పెట్టుకొని అప్పు ఇచ్చే వ్యవస్థ మన దగ్గర లేదు. వ్యాపారస్తుల విషయంలో మాత్రం ఎటువంటి సెక్యూరిటీ లేకుండా రుణాలు ఇస్తున్నారు. బ్యాంకులు రైతులకు కేవలం పంటలను పెట్టుబడిన మాత్రమే ఇస్తున్నారు. పంట రుణము పెట్టుబడి రుణము మాత్రమే ఇస్తున్నారు.ఇలా సగం రుణాలు మాత్రం ఇవ్వడం వలన వచ్చిన రుణాన్ని రైతు తన నిత్యవసరాలకు వాడుకొని పెట్టుబడి సమయం వచ్చేసరికి ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర మూడు రూపాయలకు ఐదు రూపాయలకు వడ్డీ తీసుకువచ్చి వ్యవసాయంపై పెట్టుబడి పెడుతున్నాడు. పంటలో నష్టం ఏర్పడినప్పుడు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది.రైతు యొక్క భూమిని రెవెన్యూ వాల్లు వేరే వాళ్లకు అక్రమ పట్టా చేస్తే బాధిత రైతుకు న్యాయం చేసేది ఎవరు. కోర్టుకు వెలితే అక్రమ పట్టాదారులపైన శిక్ష వేయదు. రెవెన్యూ అధికారులపైన శిక్ష వేయదు, అంటే రైతును మోసం చేసిన వారిపై చర్యలు ఉండవు. అంటే చట్టం తనపని తాము చేయదు రైతు విషయంలో, వ్యాపారిని మోసం చేస్తే చట్టం తనపని తాను చేస్తుంది.బ్యాంకులు కుదువబెట్టుకొని అప్పు ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే ఇస్తారు. అంటే కోటి రూపాయల భూమికి లక్ష రూపాయలు మాత్రమే ఇస్తారు. బంగారం కుదువపెట్టుకుంటే 60 శాతం లోను ఇస్తారు. కాని రైతుకు 1 శాతం మాత్రమే ఇస్తారు.బ్యాంకులు అప్పులు ఇవ్వవు, రైతుల భూములను అక్రమ పట్టా చేసిన వారిపై మరియు అక్రమ పట్టా చేసుకున్న వారిపైన కోర్టులు శిక్ష వెయ్యవు. డిమాండ్లు రైతులను మోసం చేసినవారిపై సివిల్ కేసు కాదు. క్రిమినల్ కేసు నమోదు చేయాలి.ఎకరాకు పంట ఋణం లక్ష రూపాయలు ఇవ్వాలి.

## పది ఫలితాల్లో సత్య సాయి స్కూల్ ప్రతిభ

**- సంపూర్ణ ఫలితాలు సాధించిన సత్యసాయి గ్రామర్ హై స్కూల్.**

**చేవెళ్ల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** పదవ తరగతి ఫలితాలలో సత్యసాయి గ్రామర్ హై స్కూల్ ప్రతిభ చాటింది.ఫలితాల జాబితాను స్థానిక మండల విద్యాధికారి పురం దాస్ ఉత్తీర్ణత శాతం లిస్టు విడుదల చేశారు. వెలువడిన ఫలితాల్లో భాగంగా చేవెళ్ల మండలంలోని శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్ సంపూర్ణ ఫలితాలు సాధించి మండల్ టాప్ స్కూల్ గా నిలిచింది. స్కూల్లో మొత్తం 79 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో అబ్బాయిలు 34 మంది కాక అమ్మాయిలు 45 మంది సంపూర్ణ ఉత్తీర్ణత సాధించారు. కాగా రెండవ స్థానంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మొత్తం 33 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 97శాతం ఉత్తీర్ణత సాధించింది. అలాగే నవ చైతన్య హై స్కూల్ లో 27 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 85శాతం ఉత్తీర్ణత సాధించి నిలిచింది. ఇదిలా ఉండగా శ్రీ సాయి చైతన్య హై స్కూల్ లో 41 మంది పరీక్ష రాయగా 85శాతం ఉత్తీర్ణత సాధించగా, తక్షశిల హై స్కూల్ లో 11 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 73 శాతం ఫలితాలు సాధించింది. సంపూర్ణ ఉత్తీర్ణత సాధించిన శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను స్థానికులు అభినందిస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కరూ ఇద్దరూ విద్యార్థులు మినహాయించి ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యంలోని విద్యార్థులు మండలంలో పూర్తి ఉత్తీర్ణతను సాధించాయి.

## గ్రామంలో వీధిలైట్లు లేక మూగబోయిన వీధులు

ఈ సెక్రటరీ మా గ్రామానికి వచ్చి15 నెలలు అయితుంది అప్పటినుండి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి లేదు ఇంతకుముందున్నటువంటి సెక్రటరీ లు ఈ విధంగా వ్యవహరించేవారు కాదు. వీధి వీధిలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకునేవారు,కానీ ఈ సెక్రటరీ వీధుల్లో తిరగడం లేదు సమస్యలను పట్టించుకోవడం లేదు. ప్రజలు గట్టిగా ప్రశ్నిస్తే గ్రామపంచాయతీలో డబ్బులు లేవు పని చేయడానికి అంటాడు ఇతర గ్రామ సెక్రటరీలు ఏ విధంగా చేస్తున్నారు మీరు ఎందుకు చేయడం లేదు అంటే నేను డబ్బులు పెట్టలేను అని చెబుతాడు. ఇంత చిన్న గ్రామం అయినప్పటికీ రామని అభివృద్ధి చేయలేని సెక్రెటరీ ఎందుకు,కానుక ఈ సెక్రటరీ మాకు వద్దు అంటున్న గ్రామ ప్రజలు. ఈ సెక్రటరీ పై కలెక్టర్ చర్యలు తీసుకొని సక్రమంగా పని చేసే విధంగా చేయాలని అంటున్నా ప్రజలు.

## పది ఉత్తీర్ణతలో మండల్ టాప్ కొకుంట్ల ప్రభుత్వ పాఠశాల

**- లాస్ట్ లో మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల**

**చేవెళ్ల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పది ఫలితాల్లో చేవెళ్ల మండలంలోని విద్యార్థులు 86 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ నేపథ్యంలో మండల విద్యాధికారి పురం దాస్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల లిస్ట్ విడుదల చేశారు. మండలంలోని కొకుంట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంపూర్ణ ఉత్తీర్ణత సాధించింది. రెండవ స్థానంలో ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 92శాతం ఉత్తీర్ణత సాధించింది. ఇదిలా ఉండగా మండల విద్యాధికారి విధులు నిర్వర్తిస్తున్న మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 54 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించి చివరి స్థానంలో నిలిచింది.

## టెన్త్ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులను అభినందించిన అప్పారెడ్డి గూడ మాజీ సర్పంచ్ పూజిత శ్రీనివాస్ గౌడ్

**షాబాద్ ఏప్రిల్30 (ప్రజా జ్యోతి)** సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడాలంటే ఒక చదువు తోనే సాధ్యం అవుతుంది మాజీ సర్పంచ్ పూజిత శ్రీనివాస్ గౌడ్ షాబాద్ మండలం అప్పరెడ్డి గూడ గ్రామంలో టెన్త్ ఇంటర్ పాస్ అయిన విద్యార్థులను అభినందించి స్వీట్లు తినిపించడం జరిగింది విద్యార్థులతో మాట్లాడి ఇంకా మీరు పై చదువులు చదివి మీ అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని తల్లి తండ్రులను గౌరవించాలని విద్యార్థులకు తెలియజేశారు....

## ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు

**పుర కమిషనర్ మహ్మద్ షేక్...**

**కల్వకుర్తి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** పురపాలక సంఘం పరిధిలో ఉన్న 99 సర్వే నంబర్ లో సర్వే చేసి కడీలు పతడం జరిగింది అని, అట్టి భూమి లో ఎవరైనా 99 సర్వే లో అక్రమంగా స్వాధీనం చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని , క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ మహ్మద్ షేక్ బుధవారం ఒక ప్రకటన లో హెచ్చరించడం జరిగింది.

## పదవ తరగతి ఉత్తీర్ణతలో సత్తా చాటిన మార్చాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**కల్వకుర్తి, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో 99% ఉత్తీర్ణత సాధించి పాఠశాల పేరును నిలబెట్టడం జరిగింది. జిల్లా స్థాయిలో కె.శిరీష 546, స్కూల్ సెకండ్ బి వర్షిత 542, కే కీర్తన 542, అఖిల 541, ఐశ్వర్య 533, సింధుజ 532, పల్లవి 532, మార్పులు సాధించగా 17 మందికి పైగా 500 మార్కులు వచ్చాయి సత్ఫలితాలు సాధించడానికి ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య కోసం ఉపాధ్యాయులు, గ్రామస్తులు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించారు. గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దేశం సుధా విద్యార్థులకు అల్పాహారం,వేరే గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులకు ప్రయాణ సౌకర్యం కల్పించడం, పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు కొవ్వూరు మోహన్ రావు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు. 74 విద్యార్థులకు 73 మంది ఉత్తీర్ణత పొందారు, ఉత్తీర్ణత పొందడంతో ప్రధాన ఉపాధ్యాయులు చిరంజీవి వెంకటరమణ, తులసాని శ్రీలత, నారాయణ గౌడు ఆనంద్ కుమార్ రెడ్డి నరసింహ మన్సూర్ పాండు శ్రీనివాసులు గోపాల్ దాసు ప్రభావతి గ్రామస్తులు మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్ రావు, యూసుఫ్ బాబా ,గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో గీతాంజలి విద్యార్థుల ప్రభంజనం

**విద్యార్థులను అభినందించిన పాఠశాల యజమాన్యం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్30:** మద్దూర్ మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు.పాఠశాలను స్థాపించినప్పటి నుంచి రికార్డు స్థాయిలో ఫలితాలను సాధిస్తున్న గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు ఈ ఏడాది ఎస్ఎస్సీ ఫలితాలలోను తమ సత్తా చాటారు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో ఉన్న గీతాంజలి పాఠశాలకు చెందిన విద్యార్థులు మండల మొదటి టాపర్ గా భరత్ కుమార్ 576/600 రెండవ టాపర్ గా అనిత 571/600 మూడవ టాపర్ గా నరేష్ 570/600 నాల్గవ టాపర్ గా శిల్ప 569/600 మండలంలో మొదటి నాలుగు స్థానాలతో అద్భుత ఫలితాలను సాధించడం జరిగింది.పదవ తరగతి ఫలితాలలో గీతాంజలి విద్యార్థులు అద్భుతమైన విజయం సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషిస్తున్నాను.వారి కృషి,పట్టుదల మరియు ఉపాధ్యాయుల యొక్క అంకితభావానికి ఇది తార్కాణం అన్నారు.మద్దూరు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాల విద్యార్థులకు గీతాంజలి పాఠశాల మంచి విద్యాబోధనతో విద్యార్థులను అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించే విధంగా గీతాంజలి పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధిస్తున్నారు.రానున్న రోజులలో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు విద్యార్థులకు సూచించారు.తమ పిల్లలు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు,ప్రిన్సిపాల్ విజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపల్ మహేష్,కరస్పాండెంట్ వెంకటయ్య,పాల్గొన్నారు.




# పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** పది ఫలితాల్లో నాగర్ కర్నూల్ జిల్లా రాష్ట్రంలోనే 13వ స్థానం,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో

మొదటి స్థానం సాధించి వరుసగా 8 సార్లు కైవసం చేసుకుని సత్తాచాటింది.బుధవారం విడుదలైన 10 ఫలితాల్లో నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు 96.83 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 13వ స్థానం కైవసంచేసుకున్నారు.గత ఏడాది

జిల్లా 23వ స్థానంలో నిలువగా,ఈ ఏడాది 10 స్థానాలు ఎగబాకి 13వ స్థానానికి చేరి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో గత 8 సంవత్సరాలుగా వరుసగా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టిస్తుంది.గత ఏడాది 91.57 శాతం ఉత్తీర్ణత సాధించగా,ఈ ఏడాది 96.83 శాతం సాధించి రాష్ట్ర స్థాయి లో 13వ స్థానంలో నిలిచింది.

**-100 పాఠశాలల్లో 100% శాతం ఫలితాలు:-**

జిల్లాలో 100 పాఠశాలలు పదోతరగతిలో వంద శాతం ఫలితాలు సాధించి,ప్రభుత్వ యాజమాన్య పరిధిలో 60 పాఠశాలలు,ప్రైవేట్ యాజమాన్య పరిధిలోని 40 విద్యాసంస్థలు ఇందులోఉన్నాయి. ప్రైవేటు,ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి 10,530 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 10,196

**మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.జిల్లా లోని**

20 కేజీబీవీలలో 10 కేజీబీవీలు 100% ఉత్తీర్ణత సాధించగా,మరో 10 కేజీబీవీలు 98 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించాయి.జిల్లాలో 131 ప్రభత్వ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటివరకు 30 కి పైగా పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి. ఈ ఏడాదీ పది పరీక్షలలో అధికంగా బాలికలే పైచేయి సాధించారు.5,230 మంది బాలురు, 5,300 మంది బాలికలు కలిపి 10,530 మంది పరీక్షలు రాయగా బాలురు 5013 (95.85 %) బాలికలు 5,183 (97.79 %) ఉత్తీర్ణతను సాధించారు.2023-24 విద్యా సంవత్సరంలో మొత్తం 10,507 మంది పరీక్షలు రాయగా 9621 మంది (91.57శాతం) ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో 13వ స్థానంలో నిలవడానికి జిల్లా విద్యాశాఖ ప్రణాళికా బద్ధంగా కృషి చేసింది.జిల్లా విద్యాశాఖాధికారి, ఇతర అధికారులు పాఠశాలల



పునఃప్రారంభం నుంచి పదో తరగతిపై ప్రత్యేక దృష్టి సారించి,ఈ విధ్యా సంవత్సరంలో సెప్టెంబర్ నుంచే ఉదయం, సాయంత్రం 10వ, తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి హెచ్ఎం లు,సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చే విధంగా పర్యవేక్షణ చేసి 100 రోజుల ప్రణాళికను అమలు చేసి వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకునేలా చర్యలు చేపట్టారు.స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంల నుంచి ఆర్జేడీ స్థాయి వరకు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చారు.డిసెంబర్లో సిలబస్ పూర్తి చేసి, ప్రతి రోజూ రివిజన్ చేపట్టారు.ఉమ్మడి పరీక్షల నిర్వహణ సంస్థ (డీసీఈబీ) ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు చేసి వారాంతపు పరీక్షలు నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ప్రత్యేక తరగతులు,నిత్యం పరీక్షల నిర్వహణతోనే విద్యార్థులు ఈ ఫలితాలు సాధించాం.ఈ విజయంలో భాగస్వాములైన ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు, విద్యార్థులకు జిల్లా విద్యాధికారి ఎ.రమేష్ కుమార్,నాగర్ కర్నూల్ అభినందనలు తెలిపారు. (ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు జె.శ్రీనివాస్ రెడ్డి,జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ ను శాలువాతో సత్కరించి,అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎసి రాజశేఖర్ రావు,కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్,ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య,హనుమంత్ రెడ్డి,లక్ష్మారావు,జి సి డి ఓ శోభారాణి, ఏయంఓ షర్ఫుద్దీన్,టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,వెంకటేశ్వర్ శెట్టి,పదో తరగతి సెక్షన్ క్లర్క్ సాయి పాల్గొన్నారు.


## వక్ఫ్ సవరణ చట్టానికి నిరసనగా విద్యుత్ నిలిపి నిరసన

**-వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇచ్చిన పిలుపుమేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు,మండల కేంద్రాలు,గ్రామాలలో బుధవారం రాత్రి ముస్లింలు స్వచ్ఛందంగా విద్యుత్ దీపాలను ఆర్పీ నిరసన వ్యక్తం చేశారు.ముస్లింలు జాతీయస్థాయిలో ఇచ్చిన పిలుపుమేరకు తమ ఇండ్లు,దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాలలో విద్యుత్ ను స్వచ్ఛందంగా నిలిపివేసి 15 నిమిషాల పాటు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కాంప్లెక్స్ వద్ద పలువురు ముస్లిం సంఘాల బాధ్యులు తమ తమ వ్యాపార సముదాయాలలో విద్యుత్ నిలిపివేసి నిరసన వ్యక్తం చేసిన అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా సవరణ చట్టాన్ని తీసుకువచ్చి ముస్లిం సమాజాన్ని అణచివేయడానికి కుట్రలు చేస్తుందని వారు ఆరోపించారు.ఈ సందర్భంగా 15 నిమిషాల పాటు విద్యుత్ నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ వక్ఫ్ కాంప్లెక్స్ వద్ద నిరసనలో మహమ్మద్ అబ్దుల్ అలీమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డు సభ్యులు గౌస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ముస్తాక్ అహ్మద్, మహమ్మద్ ఖాజా,సయ్యద్ అహ్మద్, సయ్యద్ మతిన్, అఫ్సర్,సయ్యద్ రిజ్వాన్,షేక్ అలీ బావాజీర్,ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.

## పెళ్లి శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** నియోజకవర్గంలోని పలు గ్రామాలలో బుధవారం రోజు పెళ్లి శుభకార్యాలకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వాదం ఇచ్చి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# వక్ఫ్ బోర్డ్ బిల్ కు వ్యతిరేకంగా ముస్లింలు లైట్లార్పి నిరసన

**జడ్చర్ల : ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు బిల్ వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ మే నెలలో ఈ బిల్లుపై సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించనున్న నేపథ్యంలో బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ముస్లింలందరూ రాత్రి 9:30 గంటలకు తమ ఇళ్లలో లైట్లను ఆర్పి నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు దేశంలోని ముస్లింలు వ్యతిరేకిస్తున్న ఈ బిల్లు పై సుప్రీంకోర్టులో ఈ తీర్పు కచ్చితంగా న్యాయబద్ధమైన తీర్పు వెల్లువడుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# బడుగుల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బసవేశ్వరుడు

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** సమాజం అభివృద్ధికి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు మహాత్మ బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా బసవేశ్వర 892 జయంతి వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి జిల్లా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మూఢనమ్మకాల పైన నిరంతరం పోరాటం చేసిన మహానుభావుడు బసవేశ్వరుడు అన్నారు. ప్ర ప్రథమ సంఘసంస్కర్త సమతవాది అని కలెక్టర్ అన్నారు. అణగారిన వారి వర్గాల పట్ల ఆశావాది నిరంతర మార్గదర్శకుడని, బసవేశ్వరుని యొక్క మార్గాన్ని ముందుకు సాగాలని, సమాజ అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ తెలిపారు. జయతి కార్యక్రమంలో డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డీఎస్ హెచ్ఓ సత్తా ర్, డిఎస్సీ డబ్ల్యూఓ మల్లేశం, డివైఎస్ఓ హన్మంతరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి):** రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ అంశాలపై జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులు మాట్లాడుతూ.... జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు కావలసిన టాడిపత్రిలు, సంచులు, తేమ యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని అధికారుల సూచించారు. కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వర్తించని వారిని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని అధికారుల సూచించారు. రైస్ మిల్లర్ల వద్ద బ్యాంకు గ్యారంటీలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు వారికి అనుకున్న సమయంలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే కూడా సరి చేసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి లోపభూయిష్టం లేకుండా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనిచేయాలని ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, డిఆర్డిఓ శ్రీనివాస్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజస్, వ్యవసాయ శాఖ ఏడిఏ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎనలేని సంతృప్తినిస్తుంది

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగి నిజాయితీగా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తే జీవితంలో ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పదవీ విరమణ పొందుతున్న షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, యువజన క్రీడల అధికారి హనుమంతరావు, యాలాల్ తహసిల్దార్ అంజయ్య లకు జిల్లా యంత్రాంగం తరపున పదవీ విరమణ ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజలకు సేవ చేసే అదృష్టం ప్రతి ఒక్కరికి రాదని, ఆ అదృష్టం ప్రభుత్వ ఉద్యోగులకు రావడం అదృష్టమన్నారు. ఉద్యోగ బాధ్యతలో భాగంగా మన సర్వీసులో నిబద్ధతతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందడం పదవీ విరమణ సమయంలో ఎంతో తృప్తిని కలిగిస్తుందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో మీరు అందించిన సేవలను పరిగణలోకి తీసుకొని అవసరమైన సమయంలో మీ సేవలను తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలని అదేవిధంగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆసక్తి ఉన్న వ్యవసాయ, సామాజిక కార్యక్రమాలతో ముందుకు సాగాలని కలెక్టర్ తెలిపారు. పదవీ విరమణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్, డిబిసిడబ్ల్యూఓ ఉపేందర్, డిఎండబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డీఈఓ రేణుకా దేవి లతో పాటు వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొని వారిని శాలువా మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఫలితాలు

**తాండూర్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి హౌరా అనిపించారు. మండలంలోని బెల్కటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 17 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. అందులో భవాని అనే విద్యార్థిని 441 మార్కులు సాధించింది. మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 55 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ముఖ్యమంత్రి విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు.అందులో వి మహేష్ అనే విద్యార్థి 435 మార్కులు సాధించాడు. జినుగుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఎనిమిది మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. నందిని పై అనే విద్యార్థిని 363 మార్కులు సాధించింది. చెంగోల్ జిల్లా పరిషత్తు పాఠశాలలో 73 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కరన్ కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 71 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ప్రభుత్వ నెంబర్ టు ఉర్దూ మీడియం పాఠశాలలో 15 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.ఖుషి నోజ్ అనే విద్యార్థి 473 మార్కులు సాధించాడు. ఇంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాల ఉర్దూ మీడియంలో 21 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఎనిమిది మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మల్ రెడ్డి పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 44 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా గిరి వారి మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పి పద్మ అనే విద్యార్థిని 40017 మార్కులు సొంతం చేస్తుంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉన్నత పాఠశాలలో 49 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రియాంక అనే విద్యార్థిని అత్యధికంగా325 మార్కులు సాధించింది. ప్రభుత్వ నెంబర్ వన్ తెలుగు మీడియం పాఠశాలలో 103 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 62 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ నెంబర్ 1 ఉర్దూ మీడియం పాఠశాలలో 33 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ బాలికల ఉర్దూ మీడియం పాఠశాలలో 86 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అఫీయా భాను అనే విద్యార్థిని 502 మార్కులు సాధించింది.పాత తాండూర్ ప్రభుత్వ నెంబర్ 2 తెలుగు మీడియం పాఠశాలలో51 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. యు మహేశ్వరి అనే విద్యార్థిని 509 మార్కులు సాధించింది. జినుగుర్తి కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో 50 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

# 10 ఫలితలలో కేజీబీవీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

-విద్యార్థులను అభినందించిన పాఠశాల ఎస్ ఓ

**తాండూరు ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి:** 2024 -2025 విద్యా సంవత్సరంలో విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శవంతంగా నిలిచారని పాఠశాల స్పెషల్ అధికారి ఆశలత పేర్కొన్నారు. బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మేఘన అనే విద్యార్థిని 485/600 కు, భవాని 478/600 మార్కులు, అనితా అనే విద్యార్థిని 476/600 మార్కులు సాధించి సత్తా చాటారని చెప్పారు. పాఠశాలలో 50 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43 మంచి విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు అన్నారు. 86శాతం మేరకు ఫలితాలు సాధించగలగమని పేర్కొన్నారు. ఏడు మంది విద్యార్థులు స్వల్ప మార్కులతో అను ఉత్తీర్ణులు అయ్యారని వివరించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## గొప్ప సంఘసంస్కర్త మహాత్మా శ్రీ బసవేశ్వరుడు

-బసవేశ్వరుడి జయంతి వేడుకలలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూర్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** సమ సమాజ నిర్మాణంతో పాటు అసమానథలను రూపుమాపిన మహానుభావుడు దార్శనికుడు, గొప్ప సంఘసంస్కర్త మహాత్మా శ్రీ బసవేశ్వరుడు జయంతి ఉత్సవలు మనందరి మధ్య జరుపుకోవడం సంతోషకరమని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. బుధవారం రోజు తాండూరు పట్టణంలోని బసవేశ్వర కాంప్లెక్స్ వద్ద గల శ్రీ బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేసిన మహనీయుడు శ్రీ బసవేశ్వరుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ సత్తాచాటిన విద్యార్థి నులు బషీరాబాద్ మండలంలో పదవ తరగతి టాపర్గా భావన549,సాలెహా533, నవనీత 513 422మంది విద్యార్థులు పరీక్షలకు 254 మంది విద్యార్థులు పాసయ్యారు, బషీరాబాద్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి 2025 సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బషీరాబాద్ మండల్ టాపర్గా భావన 549 ,రెండవ స్థానంసాలేహ533,మూడవ స్థానం నవనీత513, విద్యార్థులు టాపర్గానిలిచారు,తెలంగాణ ప్రభుత్వం బుధవారం రోజు పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల చేసింది, ఈ పరీక్ష ఫలితాల్లో గవర్నమెంట్ పాఠశాలలో చదువుతున్న గ్రామీణ ప్రాంతానికి చెందిన మట్టిలో మాణిక్యం నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు,బషీరాబాద్ మండల్ టాపర్గా బషీరాబాద్ గర్ల్స్ హైస్కూల్ చెందిన భావన 549, బషీరాబాద్ గర్ల్స్ హై స్కూల్ సాలెహ 533రెండవ స్థానం టాపర్గా నిలవడం జరిగింది, మూడవ స్థానం కేజీబీవీ బషీరాబాద్ స్కూల్ నవనీత 513 టాపర్గానిలవడం జరిగింది, మండల్ టాపర్గా వచ్చిన విద్యార్థులకు మండల విద్యాధికారి, పాఠశాల ఉపాధ్యాయులు, టీచర్లు, అభినందించారు, మరియు వారితల్లిదండ్రులు సంతోష వ్యక్తం చేశారు. గత ఏడాది కన్నా ఈ సంవత్సరంలో కొద్దిగా మరుగైన ఫలితాలు రావడం జరిగింది ఈ సంవత్సరం 60.2శాతం విద్యార్థులు పాసయ్యారు. కానీ 2025సంవత్సరంలో బషీరాబాద్ మండలంలో 13 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 422 మంది మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరైనారు 254 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినారు. సుమారుగా 40శాతం ఫెయిల్ అయ్యారు మరియు బషీరాబాద్ మండలంలో ఎప్పుడు 90, శాతం రిజల్ట్ వస్తదా అని బషీరాబాద్ మండల ప్రజలు, విద్యార్థి తల్లిదండ్రులు ఈ విధంగా అనుకుంటున్నారు.

## కొత్తపల్లి పాఠశాలలో ఉత్తమ ఎస్ఎస్సి ఫలితాలు..

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 30 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి.రవికుమార్ మాట్లాడుతూ పాఠశాలలో 26 మంది ఎస్ఎస్సి విద్యార్థులలో 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఏడు మంది విద్యార్థులు ఫెయిల్ అవ్వడం జరిగింది. మొత్తంగా 73 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది.అయితే ఇందులో దార మౌని ఇందు తండ్రి/తల్లి పేరు చెన్నయ్య పద్మమ్మ 424 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా ద్వితీయ స్థానంలో మస్తీ మంగమ్మ తండ్రి/తల్లి మస్తి హనుమంతు కలమ్మ ఉత్తీర్ణత సాధి%శీ%చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ సంతోషంతో విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

# సత్ఫలితాలు ఇస్తున్న సిఈఐఆర్ టెక్నాలజీ

-సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులకు ఫోన్లు అప్పగించిన డి.ఎస్.పి

**తాండూర్ ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** గత ఆరు నెలల క్రితం అనుకోని సంఘటనలో సెల్ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులకు తిరిగి కరన్ కోట్ పోలీసులు సెల్ఫోన్దారులకు తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి విలువైన మొబైల్స్ ను గుర్తించడం కోసం పోలీస్ శాఖ ద్వారా సిఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి మొబైల్ సీక్రెట్ నెంబర్ ఆధారంగా ట్రేస్ చేసి పట్టుకోవడం జరుగుతుందని చెప్పారు.మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్న వ్యక్తులు సరైన ఆధారాలు పోలీస్ లకు సమర్పించడంతోనే పోలీసులు తప్పనిసరిగా సెల్ఫోన్లను రికవరీ చేసే అవకాశం ఉందన్నారు. ఇంతటి గొప్ప టెక్నాలజీ పోలీస్



శాఖలో రావడంతోనే పోగొట్టుకున్న సెల్ఫోన్లను గుర్తించడం సులువుగా అయిందని చెప్పారు. పలువురు సెల్ఫోన్ వాడకం దారులు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, పోలీసులు, సెల్ఫోన్ వాడకం దారులు ఉన్నారు.

## సీఎం సహాయక నిధి పేదలకు వరం

-గంగిశెట్టి మల్లికార్జున్

**బొంరాస్ పెట్ ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి:** బొంరాస్ పెట్ పరిధిలోని మేడిచెట్టు తండా గ్రామపంచాయతీ అనుబంధ తండా బోడబండ తండాకు చ బాల్య నాయక్ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ,,రేవంత్ రెడ్డి సహకారంతో, కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి ఆదేశాలతో బుధవారం రోజు సీఎంఆర్ఎఫ్ 50,000/- రూపాయల చెక్కు ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారి సహాయం పేదలకు అన్నివేళలా ఉంటుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాజు నాయక్ తదితర గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 89.80 శాతం ఉత్తీర్ణత

-హరిలాల్ మండల విద్యాధికారి

బొంరాస్ పెట్ ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి: బుధవారం రోజు విడుదలైన పదవ తరగతి ఫలితాలలో జడ్పీహెచ్ఎస్- బొంరాస్ పెట్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి పదవ తరగతి నుండి మొత్తం 147 మంది పరీక్షలు రాయగా, అందులో 132 మంది ఉత్తీర్ణులు అయినట్లు, మీడియం వారిగా తెలుగు 70 కి 57 ఉత్తీర్ణత శాతం 81.42 మరియు ఇంగ్లీష్ మీడియం 77 కు 75 కి 97.40 శాతం గాను మొత్తానికి 89. 80 శాతం గానూ ఉత్తీర్ణులైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు హరిలాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణత కాకుండా సబ్జెక్టులు పోయిన వారికి అతి త్వరలో సప్లమెంటరీ పరీక్షలకు ఎస్ఎస్సి బోర్డు నుండి నోటిఫికేషన్ వస్తుందని దానికి, పరీక్ష ఫీజులు కట్టుకొని పరీక్షలకు ఫెయిల్ అయిన విద్యార్థులు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు.

## మోమిన్ పేటలో 73% ఉత్తీర్ణత.

**మోమిన్ పేట ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి:** మోమిన్ పేటలో 73% ఉత్తీర్ణత సాధించడం జరిగిందని మండల విద్యాధికారి మల్లేశం తెలిపారు బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలోని మొత్తం 323 మంది విద్యార్థులకు గాను 238 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి మల్లేశం తెలిపారు.. మాట్లాడుతూ పాసైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు అయితే విద్యార్థులు ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందకూడదని సూచించారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులు మొత్తం ప్రైవేట్ విద్యార్థులుగవర్నమెంట్ గవర్నమెంట్ విద్యార్థులు కలిసి మొత్తం370 మంది విద్యార్థులు ఇందులో పాసైన విద్యార్థులు 281 పాస్ అయ్యారని 76 % వచ్చిందన్నారు రాబోవు పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. మండలంలో 76% ఉత్తీర్ణత సాధించడం కారణమన్నారు మండలంలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయుని లకు శు భాకాంక్షలు తెలిపారు.



## బషీరాబాద్ మండలంలో ఘనంగా మహాత్మ శ్రీ బసవేశ్వర మహారాజ్ జయంతి వేడుకలు

**బషీరాబాద్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు తహసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ వై వెంకటేష్,ఎంపీడీవో విజయ్ కుమార్ గొప్ప సంఘసంస్కర్త మహాత్మా శ్రీ బసవేశ్వర మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి పూజ నిర్వహించి శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో తహసిల్దార్, ఎంపీడీవో మాట్లాడుతూ సమాజంలో కుల వ్యవస్థను వర్ణ బేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర మహారాజని అన్నారు. ఈ కార్యక్రమంలో బసవేశ్వర లింగాయత్ సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, సభ్యులు, శ్రావణ్ కుమార్, మల్లికార్జున్, జగదీశ్వర్, జగదీశ్వర్ స్వామి, నాగయ్య స్వామి, శేఖర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన లింగాయత్ సంగం సభ్యులు, ఎమ్మార్వో సిబ్బంది నరసమ్మ, గోవిందు, అంజిలప్ప హనుమంతు, వెంకటప్ప, శామప్ప తదితరులు పాల్గొన్నారు.

## చలో ఏర్పు మల్ల పోస్టర్ విడుదల చేసిన నాయకులు :

**కొడంగల్, ఏప్రిల్, 30 ప్రజా జ్యోతి న్యూస్:** బొంరాస్ పేట్ మండలం లోని ఏర్పుమళ్ళ గ్రామంలో మే 4వ తేదీన జరిగే డా"బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ అధికసంఖ్యలో తరలిరావాలనీ అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు,యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు లు అన్నారు. ఈసందర్భంగా కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో సర్కిల్ ఇనిస్పెక్టర్ శ్రీధర్ రెడ్డి చేతుల మీద పోస్టర్ విడుదల చేశారు. ఈకార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం నాయకులు అంజిలప్ప, కవి రచయిత మాసాని వెంకటయ్య,ఈశ్వర్, ఇస్సప్ప, గోపాల్, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## పదోతరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు,

**కొడంగల్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి న్యూస్ :** 10వ తరగతి ఫలితాలలో కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు మహీన్ ఫాతిమ 557 స్కూల్ టాపర్ మరియు టౌన్ సెకండ్ టాపర్ నిలిచింది. సాయి మరియు సాయిశ్రీ 547, 520, వి 520, బిందు 518, బిలాల్ 506, -అక్షిత 503, శరత్ 492, రివశంకర్ 490, స్కూల్ టాపర్ గా నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ తెలిపారు.ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల కు మిఠాయిలు తినిపించి అభినందనలు తెలియజేశారు.పాఠశాల ఫౌండర్ డి. లక్ష్మీ, వెంకటయ్య మాట్లాడుతు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

# అంగన్వాడీలకు నెల రోజుల సెలవులు మంజూరు

**-ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన సిఐటియు**



**తాండూర్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :** మండుటెండలో కూడా విధులు నిర్వహించే అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాస్ గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలపై చేస్తున్న పోరాట ఫలితమే అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవుల ఇవ్వడం కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏప్రిల్ చివరన 30.4.2025 న ఐసిడిఎస్ డైరెక్టర్ కార్యాలయం ద్వారా 30 రోజులపాటు సెలవు ప్రకటిస్తున్నట్లు ఐసిడిఎస్ డైరెక్టర్ కాంతివేస్లీ సంబంధిత అధికారులతో పాటు అంగన్వాడీ యూనియన్లతో జాయింట్ మీటింగ్ నిర్వహించి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి సిఐటియు యూనియన్ ద్వారా రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత, ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క పాల్గొన్నారని చెప్పారు. ఈ సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవులు ఇస్తున్నామని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు . ఈ నిర్ణయం వెలువడిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు తరుపున కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ మే నెలంతా అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ఇవ్వాలని నిరంతరం అనేక పోరాటాలు చేశామన్నారు. మార్చ్ 4 న ప్రజావాణి ముట్టడి, మార్చి 17,18 తేదీల్లో 48 గంటల పాటు ధర్నా నిర్వహించడం. ఏప్రిల్ 24 న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించామన్నారు. ఏప్రిల్ 29న ములుగు జిల్లాలో మంత్రి సీతక్క క్యాంపు ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు.ఈ ధర్నా ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ మీటింగ్ నిర్వహించి మే నెలంతా సెలవులు ఇస్తూ నిర్ణయం చేయాల్సి వచ్చిందని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు.

# రాత్రి వేళల్లో అక్రమ మట్టి రవాణా జరుగుతుంటే అధికారులకు కలలు కనపడడం లేదు...



**మనోహరాబాద్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి )** రాత్రి వేళల్లో అనుమతి లేకుండా వాటర్ చట్టానికి గండి కొడుతూ మట్టి రవాణా జరుగుతుంటే అధికారులకు కళ్ళు కనబడడం లేదు అని పలువురు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నాయకులతో కుమ్మకై తగినంత కమిషన్ లిస్టు ఇష్ట రాజ్యాంగ అనుమతి లేని అక్రమ మట్టి రావా నా రాత్రి వేళల్లో జరుగుతుంటే అధికారులు మాత్రం మాకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల అండ దండతో మట్టి మాఫియా నడవడంతో అధికారులు అధికార పార్టీ నాయకులకు తల్లొంగి చట్టాలకు లోబడి పనిచేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రైవేటు పరిశ్రమలకు అక్రమట్టి రవాణా చేస్తూ కాసులు కురిపించుకుంటున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి, కళ్లకల్, పరిసర ప్రాంత పారిశ్రామిక ప్రాంతం కావడంతో పరిశ్రమలకు మట్టి రవాణా చేయాలంటే బంగారం కంటే విలువైన ఎక్కువ రేటు మట్టికే ఉందని పలువురు విమర్శిస్తున్నారు. పరిశ్రమలలో మట్టి వేయాలంటే పరిశ్రమ యజమాన్యాలు బంగారమా లేదా మధ్య అని ఆలోచనలో దిగులు చెందుతున్నారు. అనుమతి లేకుండా రాత్రి వేళల్లో వాల్టా చట్టానికి గండి కొడుతూ అక్రమ మట్టి రవాణా జరుగుతుంటే ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని అధికారులే తుంగలో తొక్కుతున్నారని పలువురు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాత్రి వేళల్లో మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోతే వారికి నెలవారి కాసులు ముడుతున్నాయా లేదా జీతాల కంటే ముఖ్యంగా బత్యాలే ఎక్కువగా ఉన్నాయన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చిత్తశుద్ధి లేని అధికారులు మనోహరాబాద్ మండలంలో పని చేయవద్దని ఉద్యోగం ప్రభుత్వం పేరుతో పనిచేస్తూ అక్రమ దందాలు చేసే వారికి వత్తాసు పలుకుతున్న అధికారులను వెంటనే బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## పదో తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన ఎం జె బి పి దౌల్తాబాద్ , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ::

**కోడంగల్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి న్యూస్ :** పదవ తరగతి ఫలితాలలో కోడంగల్ పట్టణంలోని పాఠశాలల్లోని విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. వారందరికీ ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో విజయం సాధించడం కాదని పై తరగతులలో చదువులలో రాణించాలని ఉత్తమ ఫలితాలు సాధించాలని తమకంటూ ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని ఉన్నత ఉద్యోగాలలో ప్రావీణ్యం సంపాదించాలని తల్లిదండ్రులకు కుటుంబానికి గ్రామానికి దేశానికి భరోసా కల్పించే విధంగా వ్యవహరించాలని కోరారు . కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మక్బుద్ అలీ , ఎం జె పి టి దౌల్తాబాద్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు విద్యార్థినీ విద్యార్థులకు తగువిధంగా సూచించారు కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**అల్లాదుర్గం ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):** అల్లాదుర్గం.. వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి లు అన్నారు. మండలంలోని సీతానగర్ తో పాటు అల్లాదుర్గంలో వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని , రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు, శ్రీశైలం ,ఏపిఎం నాగరాజు, సిసి సతీష్ రైతులు, తదితరులు ఉన్నారు.



# అరుణోదయ క్లినిక్ సెంటర్ ప్రారంభం

ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : అత్యవసర సమయంలో దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో దుద్దెడ గ్రామంలో అరుణోదయ క్లినిక్ సెంటర్ ను ప్రారంభించినట్లు గ్రామానికి చెందిన జగపతి శ్రీనివాస్, నాగరాజులు తెలిపారు. బుధవారం దుద్దెడ గ్రామంలో ఎంబిబిఎస్ వైద్యులు డాక్టర్ పి. దేవేందర్ సహకారంతో క్లినిక్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటూ, అత్యవసర సమయంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. దుద్దెడ చుట్టుపక్కల ఉండే ప్రజలు అత్యవసర సమయాల్లో సిద్దిపేటకు వెళ్లే వరకు ఆలస్యం అవడంతో పాటు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఈ సమస్యలను అరికట్టి వారికి వైద్య సేవలు మరింత అందుబాటులోకి వచ్చేలా క్లినిక్ ను ప్రారంభించినట్లు తెలిపారు. 24 గంటల ఫార్మసీ సేవలు కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఆదివారం ఉచితంగా బీపీ, షుగర్ టెస్టులు కూడా నిర్వహించడం జరుగుతుందని కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# పది ఫలితాల్లో గీతా విద్యార్థుల ప్రభంజనం

మెదక్ (ప్రజాజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో మెదక్ , మంబోజిపల్లి, నర్సాపూర్ గీతా విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో 600 మార్కులకు గాను స్వాతిక్ గౌడ్ 585 మార్కులు, వినీల 584, సంజన 581, సుమంత్ 581 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. నలుగురు విద్యార్థులు 580 మార్కులు, 42 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించారు. సబ్జెక్టుల వారీగా తెలుగు 99, హిందీ 99, ఇంగ్లీష్ 100, గణితము 100, సైన్స్ 100, సోషల్ 99 మార్కులు సాధించి మెదక్ జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గీతా విద్యాసంస్థల సెక్రటరీ రామాంజనేయులు, ప్రిన్సిపల్ మాధవి అభినందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణ, ఉపాధ్యాయ బృందం కృషికి విజయానికి మూలమని కొనియాడారు.

# నారాయణఖేడ్‌లో బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా

నారాయణఖేడ్: మహాత్మా బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని స్థానిక పంచగామా కమాన్ వద్ద వీరశైవ లింగాయత సంఘం ఆధ్వర్యంలో చిన్న బసవేశ్వర చౌక్ వద్ద బుధవారం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరునికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న కుల పెద్దలు మాట్లాడుతూ, బసవేశ్వరుడు ఒక గొప్ప సంఘ సంస్కర్తగా కులాలకు అతీతంగా ప్రజలకు పరిపాలన అందించిన ఘనతవంతుడని అన్నారు. సమాజాన్ని ముందుకు నడిపించే విలువల్ని ఆయన ప్రబోధించినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు సాగర్ షేట్కర్, కాశీనాథ్ పాటిల్, శివకాంత్ పటేల్, ప్రతాప్, జగదీష్‌తో



పాటు వీరశైవ లింగాయత సంఘానికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# పదవ తరగతి మండల టాపర్లను సన్మానించిన ఎంఈఓ

కొల్చారం ( ప్రజాజ్యోతి )ఏప్రిల్ 30 : పదవ తరగతి 2024-25 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేసి ఘనంగా శాలువాతో సత్కరించిన మండల విద్యాధికారి సత్యనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలంలో మొత్తం 475 విద్యార్థులకు గాను 456 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందని మండల పర్సంటేజ్ 96.00శాతం సాధించడం జరిగిందన్నారు. మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినటువంటి వి నందిని జడ్.పి.హెచ్.ఎస్ వరిగుంతం 554 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో జే అక్షయ్ కుమార్ జడ్.పి.హెచ్.ఎస్ కొల్చారం 552 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు వీరు ఇరువురిని ఘనంగా మండల కేంద్రంలో ఈరోజు శాలువాలతో సత్కరించి అభినందించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది రాజశేఖర్ సంపత్ సాయికుమార్ రాములు శ్రీనివాస్ ఉపాధ్యాయులు యాదగిరి పాల్గొన్నారు.




# ఆన్లైన్ లావాదేవీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మెదక్ (ప్రజాజ్యోతి) 30 ఏప్రిల్ : బ్యాంకు అకౌంట్ నెంబరు. ఓటిపిలు, ఆన్లైన్ లింకులపై జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో కళాకారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ నెంబరు మరియు ఓటిపిలు, ఆన్లైన్లో వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లో తాకరాదని వాటిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ప్రతి గ్రామంలో ఎస్బిఐ చైతన్య రథం మరియు కళాకారుల ద్వారా ప్రజలను చైతన్య పరిచయటానికి అవగాహన కార్యక్రమం మొదలు పెట్టమని అన్నారు.




# మహాత్మ బసవేశ్వరుని విగ్రహావిష్కరణ

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని బొడ్మట్ పల్లి చౌరస్తాలో వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వరుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బసవేశ్వరుడు సమాజంలో ఉన్న కుల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి సామాజిక సంస్కరణలను ప్రవేశపెట్టిన వ్యవస్థాపకుడు ఆయన ప్రవచనాలు మరియు మానవతా సందేశాలు ఇప్పటికీ ప్రేరణగా జీవిస్తున్నాయని అన్నారు. సమాజంలో పేరుకుపోయిన వైదిక సనాతన మూఢాచారాలను బసవేశ్వరుడు తన రచనల ద్వారా ఖండించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ అధ్యక్షులు ఉప్పు నర్సప్ప, పట్లోళ్ల నర్సప్ప, వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్, ఘటంగారి ఈశ్వరప్ప, ఉప్పు శంకరప్ప,ముద్దపురం వీరప్ప, ఉప్పు వీరప్ప, పట్లోళ్ల శ్రవణ్, ముద్దపురం రవి ముద్దపురం నాగప్ప, ఉప్పు శరణప్ప,ఉప్పు అరవింద్, ఆయా సంఘాల అధ్యక్షులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్

కొల్చారం (ప్రజాజ్యోతి )మండలం వసురంతాండలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ శంకర్ గుండెపోటుతో మరణించడంతో బాధిత కుటుంబాన్ని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోతీ పాండు, నాయకులు సుధాకర్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సయ్యద్ అక్రం,తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియంలో అన్వేల్ ఫుట్బాల్ సమ్మర్ క్యాంప్

**హుస్నాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలంలోని మినీ స్టేడియంలో అన్వేల్ ఫుట్బాల్ సమ్మర్ క్యాంపులో 14 సంవత్సరాల బాల బాలికలు అర్హులు అని కాబట్టి ఆసక్తి గల క్రీడాకారులను మే 1వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు. కాబట్టి హుస్నాబాద్, గ్రామీణ ప్రాంతంలో గల క్రీడాకారులు ఉదయం 6 గంటలకు మినీ స్టేడియంలో రిపోర్టు చేయగలరని క్యాంపు ఇన్చార్జి బానోతు రాజు (పిడి) వివరించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9553868209 లో సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా రేణుకా మాత విగ్రహ ప్రతిష్టాపన

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల పరిధిలోని బొడ్మట్ పల్లిలో గత మూడు రోజుల నుంచి రేణుకా మాత ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రోజున రేణుకా మాత, జమదగ్ని, పరశు రాముడు, వినాయకునీ విగ్రహ ప్రతిష్ట, గజస్తంభ ప్రతిష్టాపన విగ్రహాలకు వేద పండితుల మంత్రోచరణలతో ప్రాణ ప్రతిష్ట చేశారు. అనంతరం పచ్చని పందిట్లో వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ రేణుక మాత జమదగ్నికి కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆర్థిక సాయం

**మెదక్ (ప్రజాజ్యోతి ):** మెదక్ మండలం ఖాజీపల్లి గ్రామానికి చెందిన రాజా గౌడ్ మంగళవారం రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ విషయం మండల నాయకులు కొత్తపల్లి కిష్టయ్య ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి రాజా గౌడ్ మృతికి సంతాపం తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5000/- ఆర్థిక సహాయన్ని మండల నాయకులు కిష్టయ్య ద్వారా అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయం అందజేసిన వారిలో నాయకులు వెంకట్రావు, కిషన్,బాలయ్య నాగరాజు గౌడ్, నర్సింలు తదితరులు ఉన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం




**రాయపోల్ /దౌల్తాబాద్ ఎప్రిల్ 30 ప్రజా జ్యోతి** రైతులకు ఎదురయ్యే భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకు వచ్చిందని, కార్యాలయానికి రైతులు వస్తే అధికారులు ఓపికతో సమాధానం చెప్పాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కలెక్టర్ మను చౌదరి అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాయపోల్ మండలం ఆరేపల్లి రైతు వేదికలో భూభారతి చట్టంలోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భూభారతి చట్టం లో చక్కటి పరిష్కారం జరుగుతుందని, చట్టం పైన గ్రామాల్లో రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. కొన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని వారికి ఇప్పుడు కబ్జాలో ఉన్న భూములు వారి పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆస్కారం ఈ చట్టంలో ఉందన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పాలన పదివేల పోస్టులు నియమిస్తుందన్నారు. భూభారతి చట్టం చేసేటప్పుడు కమిషన్ సలహాలు సూచనలు అడిగితే ప్రభుత్వం ఇచ్చిన భూములలో ఎస్సీ, ఎస్టీ ప్రజలు చాలామంది కబ్జాలో ఉన్నారు కానీ వారి పేరు మీద పట్టాలేక రైతు భరోసా పడక నష్టపోతున్నారని వారికి పట్టాలు అందించాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ అసైన్డ్ భూమిపై హక్కులు కలిగిన మోకా మీద లేకుండా కొంతమంది అమ్ముకున్న 1977 యాక్ట్ ప్రకారం అసైన్డ్ భూములు అమ్మడానికి వీల్లేదని రెగ్యులరైజేషన్ చేసే ఆప్షన్ ఉందని అనర్హులో చేతికి వెళ్తే వారి నుండి ప్రభుత్వం భూమి తీసుకొని అర్హులైన వారికి అందిస్తుందన్నారు. ప్రభుత్వ భూములు, ఎండోమెంట్, ఇతరత్రా భూములు ఎవరైనా కబ్జా చేసి ఉంటే వారికి నోటీస్ ఇచ్చి వెరిఫై చేసి నిజ నిర్ధారణ జరిపి నిర్ణీత కాలవ్యవధిలో ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సర్వేనెంబర్ రీ సర్వే చేయడానికి సర్వే నెంబర్ లో ఉన్న భూ యజమానులను అందర్నీ పిలిపించి ఆమోదం తెలిపి రీ సర్వే నంబర్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 8 వేల సర్వే, పదివేల గ్రామస్థాయిలో పోస్టులు భర్తీ చేసి అందరికీ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు పారదర్శకంగా జిల్లాస్థాయిలో అన్ని సమస్యలను పరిష్కారం జరగాలని ఈ చట్టం ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, పిఏసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ లింగమూర్తి, తహసిల్దార్ లు చంద్రశేఖర రావు, శ్రీనివాస్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణగా నిలుస్తున్న షీటీమ్ బృందం




**ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడాలి**

**పోలీసులకు తెలుపాలి, మహిళల రక్షణకు పెద్దపీట**

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు**

**హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ**

**హుస్నాబాద్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాలపల్లి గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి హుస్నాబాద్ షీ టీం బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మణెమ్మ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత అన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన వారిలో హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు ఉన్నారు.